శ్రీః

సంస్కృతాంధ్ర పదార్ణవము

ఇది

'విద్యారణ్య పంచానన' 'విద్యావాచస్పతి'
శ్రీమాన్ విక్రాల రామచంద్రాచార్యులవారి
ద్వితీయపుత్రుఁడు, అనేక సంస్కృతాంధ్ర
కావ్య-భాణ-ప్రహసన-వ్యాఖ్యాన-పీఠికా-
చరిత్ర-వ్యాస-రచయితయు నైన
మహాకవి సుధీమణి

విక్రాల శేషాచార్యుల గారిచే

విరచితమైన
పర్యాయ పదనిఘంటువు

ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు-500 004.

ప్రథమ ముద్రణము
నవంబరు, 1976
ప్రతులు 1,000

వెల రూ. 8-00

Paper used for the printing of this Book was made available
by the Govt. of India at Concessional rate.

ముద్రణ
బి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కంపని,
సికింద్రాబాదు (ఆం. ప్ర.)

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ చేపట్టిన ప్రామాణిక గ్రంథప్రచురణ ర్యక్రమంలో ఉత్తమ నిఘంటు ప్రచురణం ఒకటి. ఈపథకం క్రింద తెలుగు-ంగ్లీషుకోశము, ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు, ఆంధ్ర-సంస్కృతకోశము, కొన్ని ాంతలికపదకోశములు, వృత్తిపదకోశములు ఇంతకు పూర్వమే ప్రచురితమై వి. ఇపుడు శ్రీ విక్రాలశేషాచార్యులుగారు రచించిన "సంస్కృతాంధ్ర పదార్ణ ము" అనే కోశగ్రంథం పూర్వభాగాన్ని ప్రచురిస్తున్నాము. ఈ కోశ గ్రంథానికి ధునికమైన కోశగ్రంథానికి కొంత భేదమున్నది. ఇది అకారాదివర్ణక్రమంలో ాక, విషయక్రమాన్ని అనుసరించి వ్రాసిన కోశం. స్వర్గవర్గమూ, మనుష్య ర్గమూ అని రెండువర్గములుగా విభజించిన ఈ పూర్వభాగంలో దాదాపు 2,200 సిద్ధపదాలు ప్రధాన శీర్షికలుగా ఇచ్చి, వాటిక్రింద మొదట సంస్కృతపర్యాయ దాలూ, వాటి దిగువ తెలుగు పదాలూ ఇవ్వడం జరిగింది. ఈప్రధానపదాలను న్వేషించుకోవడంలో సౌకర్యం ఉండడానికై చివర ఆపదాలన్నీ అకారాది వర్ణ కమంలో ఇవ్వబడినవి. దాని సహాయంతో కావలసిన పదము గ్రహించి దాని ంస్కృత పర్యాయపదాలూ, తెలుగు పర్యాయపదాలు కూడా తెలుసుకోవ ానికి వీలవడంచేత ఈ కోశము ఉభయభాషాజ్ఞానానికి సహాయకారిగాఉంటుంది. దే ఈ కోశంలోని వైశిష్ట్యం.

తాము శ్రమించి వ్రాసిన ఈ కోశాన్ని ప్రచురించే ఈ సదవకాశాన్ని ాహిత్య అకాడమీకి కలుగచేసిన శ్రీ విక్రాల శేషాచార్యులవారికి అకాడమిపక్షాన ృతజ్ఞతలు.

హైదరాబాదు
25-11-1976

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

శ్రీ:

శ్రీమతే హయగ్రీవాయ నమః

సంస్కృతాంధ్రపదార్ణవ

పీఠిక

శ్రీ వేంకటేశో జయతాత్ జ్యోతిషం ప్రాహ యస్య దృక్
పాదూః పదాగమస్రష్టీ వేదాత్మా స్యందనోఽపిచ॥

జనులు మాటలాడుకొను భాషలయందు ఒక్క అర్థమునకు పెక్కు శబ్దములును, ఒక్క శబ్దమునకు పెక్కు అర్థములునుఁ గలిగియుండును. వీటికి వరుసగ పర్యాయపదము లనియు, నానార్థము లనియుఁ బేరు. ఈ పర్యాయ నానార్థముల నెఱుంగవలె నన్న నిఘంటువులే శరణ్యము. ఇందులోఁ బర్యాయ పదజాలము నధికముగను నానార్థములను దిఙ్మాత్రముగను బోధించుటకు సంస్కృతమునందు అమరకోశము, త్రికాండశేషము, వైజయంతి శబ్దార్ణవము మున్నగునవియు, ప్రత్యేకించి నానార్థములనే బోధించుటకు నానార్థరత్నమాల, నానార్థరత్నకోశము, విశ్వప్రకాశము, మేదినీకోశము మొదలగునవి యేర్పడి యున్నవి. అట్లే యాంధ్రములోను తొలి తెగకు నాంధ్రభాషార్ణవము, ఆంధ్రపదాకరము. వేంకటేశాంధ్రము, మున్నగునవియు, రెండవతెగకు (ఆంధ్ర) నానార్థరత్నమాల, ఆంధ్రనానార్థదీపిక మొదలయినవియుఁ గొన్నిగలవు. కాని సంస్కృత నిఘంటువులు సంస్కృత పదములను, తెలుఁగు నిఘంటువులు తెలుఁగు పదములనున్ను బోధించునే గాని ఇరుబాసలలోని పేళ్లను బోధించవు. సంస్కృతాంధ్రములకు తల్లిబిడ్డలకు వంటి సంబంధము కలదని పెద్దలు నుడివెదరు. కాన నీ యిరుభాషలలోని పేళ్లను నుడివెడి నిఘంటు వొకటి యెంతేని యావశ్యకము.

ఇదివరలో సంస్కృతాంధ్ర నిఘంటువు, ఆంధ్ర సంస్కృత నిఘంటువు అను పేర రెండు మూఁడు నిఘంటువులు ప్రచురింపఁబడి యున్నను అవి అకారాది వర్ణక్రమమున శబ్దార్థములను కొంత బోధించు లఘునిఘంటువులే కాని యుభయభాషలయందలి పర్యాయపదజాలమును (పేళ్లను) బోధించునవి కావు.

కావున నీ లోపమును బాప "నీపేళ్లిచ్చట చెప్పఁబడియుండు" నని యూహించి స్థానము నెఱింగి చూచుకొనుటకు సులభముగ నుండునట్లు అమర

కోశాంధ్ర భాషార్ణవములయందువలె కాండములను వర్గములను యేర్పఱచి, ఇతర నిఘంటువుల నుండియుఁ గొన్ని పర్యాయపదములను నాయా తావులఁ గూర్చు నాతి సంక్షేప విస్తరముగ నీ నిఘంటువును రచియించినాఁడ. వస్తువు యొక్కయో గుణముయొక్కయో పని యొక్కయో లేక మరి యే యితర విషయముయొక్కయో వాడుకలో నుండు నొకపేరును శీర్షికగా మీఁద వ్రాసి దాని క్రింద ముందుగ సంస్కృతనామములు వాటిదిగువ తెలుఁగు పేళ్లను వ్రాసి యన్నిఁటికిని రెండు భాషలయందలి పేళ్లు వ్రాయఁబడినవి. ఈ మున్నగు రచనాప్రకారము ముందు రచనావిధానక్రమమున నెఱుకపడఁగలదు. కవికి నొక్కొకప్పుడు విశేషముగ పదజాలమన్వేషింపవలసివచ్చును. భాషాలోలురకు నొక్కొక్కప్పుడు పదజాలము నెఱుంగఁ గోరిక పొడముచుండును. ఇది యా యిరువురికి నుపయుక్తము కాఁగలదని విజ్ఞానాధికులైన సహృదయుల మాటలం బట్టి విశ్వసించుచున్నాఁడ.

అర్థపరిజ్ఞానమునందు పాఠకుల సౌలభ్యముకొఱకు పదము లిందు ఛందోబద్ధముగాఁ గాక విడివిడిగా వ్రాయఁబడినవి.

పర్యాయపదములు రెండు భాషలలో నొక్క శీర్షిక క్రిందనే వచ్చి - నానార్థపదములు వేరువేరుగ రెండు శీర్షికలుగ వ్రాయవలసివచ్చినందున నావర్గ మందు వ్రాయఁబడలేదు[1]. సంస్కృతములో నానార్థములను విపులముగనెఱుంగఁ దలఁచినచో తారానాథుని వాచస్పత్యము, పరవస్తు శ్రీనివాసాచార్యులవారి సర్వ శబ్ద సంబోధినియు, ఆంధ్రములో బహుజనపల్లి (బ) సీతారామచార్యులవారి శబ్దరత్నాకరము పం. తిరువేంకటాచార్యులవారి శబ్దార్థకల్పతరువు మొదలుగాఁ గల కోశములు చూడఁదగును.

అకారాది నిఘంటువు లొకవిధమున నానార్థ నిఘంటువు లనియే నుడువుఁ దగును. అందు శబ్దముల కన్నియో కొన్నియో యర్థములే వివరింపఁబడు గాదే? అమరకోశాంధ్రభాషార్ణవముల వంటి పెక్కు నిఘంటువులనుండి యేర్చి కూర్చినం గాని ఒకవస్తువుయొక్కయు దాని సంబంధమయిన నితర వస్తువులయొక్కయు వాటి అంగోపాంగముల (భాగముల) యొక్కయుఁ బర్యాయపదసంపత్తి

---

1 ఇట్లు కలియని రీతితోనే ఉభయభాషలలోని నానార్థవర్గములనున్న ముందు చాలవరకు వ్రాసితిని.

యెఱుంగ శక్యముకాదు. అందును ఒక్కొక జాతి వస్తువుల పేళ్ల నొక్కొక్క వర్గమునం జెప్పినచో నీ వస్తువుయొక్క దీనిసంబంధమైన నితరవస్తువుల యొక్కయు వాటి యంగోపాంగములయొక్కయుఁ బేళ్లు ఈవర్గములో నీతావున వ్రాయఁబడియుండునని యూహించి చూచుకొనుటకు సులభముగ నుండును. ఇట్లు ఒక్కొక్క జాతి వస్తువులయొక్కయి తత్సంబంధములైన యితర వస్తువులయొక్కయు వాటివాటి భాగములయొక్కయుఁ బేళ్లను ఒక్కొక వర్గములోఁ జెప్పినచో నొక్క జాతివస్తువుల నన్నిఁటిని ఒక్కచోట (వాఁటి నామాంతరములతోటి) ఎఱుంగ శక్యమగును. కనుక నిఘంటు విందుకొఱకు ప్రారంభింపఁబడి చాలవఱకు సమగ్రముగనే నెరవేర్పఁబడినది.

ఆంధ్రభాషార్ణవమంతయు నమరకోశముయొక్క వర్గక్రమముతోనే విరచితమైనను అమరమునందలి లింగాది సంగ్రహవర్గమునకు అందు బదులు వర్గము లేక క్రియావర్గము రచింపఁబడియున్నది. దాని నిందు వదలి సంస్కృతములో భట్టమల్ల విరచితమైన ఆఖ్యాత చంద్రిక ననుసరించి యిట్లే మూఁడు కాండములు నందు వర్గములను నేర్పఱచి క్రియాపదబోధకమైన యుత్తరఖండమును దీని వెంటనే రచింపనున్నాఁడ. అందు (సం) అస్తి - భవతి - విద్యతే - (ఆం) కలదు - ఉన్నది - మొదలగునట్లు ఒక్క అర్థముగల క్రియాపదములు కాండ వర్గ విభక్తములై విరివిగ వ్రాయఁబడెడు.

ఇందు తత్సమములు మొదల ఱ - ఞ వర్గములయందు దిఙ్మాత్రము వ్రాయఁబడినవి. సంస్కృతశబ్దము లన్నియు తెలుఁగు విభక్తి వర్ణకములనుఁ జేర్చినచో తత్సమము లగును. ఇందలి సంస్కృతనామముల నన్నిఁటిని అట్లు చేసి క్రమ్మఱ తెలుఁగు పర్యాయపదములయందు వ్రాసినచో చర్వితచర్వణము గ్రంథవిస్తర మగునని వ్రాయనైతిని. బుద్ధిమంతులు సంస్కృత నామములనుఁ జూచి వాటికి తత్సమరూపములను ఊహించుకొనఁ గలిగెదరు. ఐనను తత్పరిజ్ఞానార్థము ఒక చిన్నిసూత్ర గ్రంథమును రచియింప సంకల్పము కలదు.

నారాయణా ద్యర్థములయందు "జహ్ను" ప్రభృతిశబ్దములు ఆర్షగ్రంథములయందును త్రికాండ శేషాదికోశాంతరములయందునుఁ బ్రయుక్తములైననుఁ దొలుత నివి కావ్యములం దెచ్చటను ఆ యర్థములయందు ప్రయుక్తములుగాఁ గనుపించలే దని తలంచి వ్రాయమాని - సాపు వ్రాయునపుడు "న హి సర్వ

స్సర్వం జానాతి" యను న్యాయంబున నేవో కొన్ని గ్రంథములం జదివిన నేను నీ యర్థములలో నీశబ్దములనుఁ బ్రయోగించియుండు కావ్యములఁ జదివియుండ ననియు, నిఘంటుకర్తలు మహాకవి ప్రయుక్తములు కానిదే కేవలము వ్యుత్ప త్తినిఁ బట్టి యీయర్థములలో నీశబ్దములను ప్రయోగించి యుండరనియు నెంచి కొన్నిఁటి జేర్చి వ్రాసితిని.

ఇందు వ్రాసిన ఉభయభాషాశబ్దములకు వ్యుత్పత్తులును ఉదాహరణము లును క్రమముగ పద్య (శ్లోక) నిఘంటువుల వ్యాఖ్యానములయందు, నకారాది నిఘంటువులయందును, నెఱుంగఁదగును.

విశేష్యనిఘ్నవర్గమునందు - భోజ్య - భోక్ష్యమాణ - భుజ్యమాన - భుక్తవ - ద్భుంజ - ద్భోక్ష్యత్ - మొదలుగాఁగల అర్థముగల శబ్దములు భుక్తాద్యర్థముల ప్రక్కన వ్రాయఁదగినవైనను అమరము ననుసరించి గ్రంథ విస్తర భీతిచేత వ్రాయమానితిని. అవ్యయవర్గమునందును నిదేకారణముచేత ఉత్థాప్య - ఉత్థాపయిత్వా మున్నగు పదములును వ్రాయఁబడవయ్యె. ఇట్టులే యాంధ్రమునందును.

ప్రమాదో ధీమతామపి, అని యుండ నాబోటి యల్పబుద్ధికి యిట్టిమహా కార్యమునందు దొసఁగులు పొసఁగక నుండునా? కావున సహృదయులు దొసఁగులఁదెలిపి దిద్దించి నన్నుఁ గృతార్థుఁ జేయఁ బ్రార్థించుచున్నాను.

ఈనిఘంటువునుఁ జూచి సంతోషముతోఁ దమ తమ సదభిప్రాయముల నొసఁగిన విద్వన్మహాశయులకు నాకృతజ్ఞతావందనములను దెలుపుకొను చున్నాను.

ఈనిఘంటువును వ్రాయ మొదలిడినది మొదలు అత్యాదరముతో వ్రాయు పుస్తకములు మొదలైనవాఁటి నొసఁగుచు గ్రంథరచనకు అత్యుత్సాహమును గలిగించుచుండిన మామిత్రులు భాషాసేవాతత్పరులయిన మ-రా-శ్రీ ఉల్చి చెంచు రామిరెడ్డి బి. ఏ. గారికి నాకృతజ్ఞతనుఁ దెలుపుకొనుచున్నాను.

ఇట్లు

విక్రాల శేషాచార్యులు